# కాకా - బాకా



♦ రచన. మాష్టర్ రవి ♦

'ఆ చెట్టు కడగొట్టు కొమ్మన కూర్చున్న పిట్టల పట్టపురాణి, పక్కనున్న పడుచు వాడిని అడిగింది కదా–

'ఓ పడుచు వాడా–పడుచువాడా! ఇదేవన్నా నీకు బాగుందా? తాజ్ మహల్ లాంటి ఆ మర్రిచెట్టునీ; వంది మాగదుల్లాంటి తోటి చిన్నారి పొన్నారి చిలకల్నీ; సేవక జనంకన్న ఎక్కువగా నిన్ను సేవించి తరించామని ఆనందించిన ఇతర పిట్టల్ని–ఇలా వదిలేసి, చెప్పా పెట్టకుండా రాత్రికి రాత్రి మకాం మార్చేయడం–ఇదేం మర్యాదా? నిన్ను ప్రేమించిన నిన్నే అంటిపెట్టుకున్న నాకే ఇది చాలా అసహ్యంగా వుందే–మరి ఇతర పిట్టలేమనుకుంటాయో ఏమన్నా ఆలోచించావా?' అంది నిష్టూరంగా!

పడుచువాడు చాలా గడుసువాడు. 'తాను తప్పుచేస్తున్నానని తెలుసుకున్నప్పుడు, చాలా మర్యాదగా కిక్కురుమనకుండా వూరుకుంటాడు. ఇప్పుడు వాడు చేసిందీ అదే!–' ఆగిన సత్యం వంక కోపంగా చూశాడు రమణ.

'ఎందుకొచ్చిన పిట్ట కథలివి? ఎవరడిగారని? ఏదేనా సజీవ పాత్రల్ని తీసుకుని కథ చెప్పరా కథక చక్రవర్తీ–' అన్నాడు మాధవరావు, చొక్కా చేతుల్ని మడతపెట్టుకుంటూ.

వాడికీ మధ్యే పెద్ద యాక్సిడెంటయి, పాపం కుడిచెయ్యి దెబ్బతింది. నాలుగువేళ్ళూ ఆపరేట్ చేసేశారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు.

రమణ, మాధవ–ఇద్దరూ ఇలా గునియగానే, సత్యం ఇహా కథ ఇలా చెప్పడం లాభంలేదని డైరెక్ట్ టేక్ మొదలు పెట్టాడు.

'—ఓరి వక్ర సన్నాసుల్లారా! ఇందులో పిట్టల పడుచువాడు ఇంకా పక్షి సంతతే అనుకుంటున్నారా? వాడు ఈ మధ్యనే పరారైన పరంధామయ్య అని ఇంకా గ్రహించలేకపోతే–మీ తెలువులు మండా ఎందుకొచ్చిన ఉంగరాల జుట్టూ, పొంగరాల పట్టూను! మనం ఎప్పుడు చెప్పినా సజీవ పాత్రల్నే కథావస్తువుగా తీసుకుంటామని ఇంకా ఎప్పుడు గ్రహిస్తార్రా చిట్టి తండ్రి! ఇంతకీ పరంధామయ్య ఆచూకీ ఏమన్నా తెలిసిందా–' సత్యం ఆగేడు.

'ఇంకా ఏం ఆచూకీరా భగవాన్లూ! వాడి సంగతి నీకు మొందునుండీ తెలిసిందే కదా! ఎంత మంది వున్నా ఏదోరకంగా అందర్నీ డామినేట్ చెయ్యడం, తీరా తన ఆటపట్టులో లేదని తెలుసుకున్న మరుక్షణం, మెల్లగా ఏవీ తెలీనట్టు తప్పుకోవడం–ఇది మొదటిసారా ఏమన్నానా?' అప్పుడే వచ్చిన బొక్కపళ్ళ సూర్యారావు అన్నాడు మునిలాడిలా గోడకినడుం చేరేసి!

'నాకు వచ్చిన బాధ అదికాదురా! పరంధామయ్య వున్నంతకాలం, వాడింటి చుట్టూ, కుక్కలా తిరిగి, అవసరంవస్తే–తప్పనుకో–అయినా–మరి నిజం–ఎలా దాచను, వాడింట్లో అంట్లు కూడా తోవిన ఆ సుధాకరం, అప్పారావు, ప్రపంచపతి–అనగా విశ్వపతి–వీళ్ళంతా ఇప్పుడేమయేట్టు? పరంధామయ్య పోతే ఆ జాగాలో మరో కరుణానిధి రాకపోతాడా? ఈ కాకారాయుళ్ళు అప్పుడేం చేస్తారట?–సత్యం అన్నాడు.

'ఏం చేస్తారనేది వెర్రిప్రశ్న కాళ్లు అనేవి ముఖ్యం గాని, అవి ఎవరివి–అన్న ప్రశ్నే వుండదు–ఒడ్డె మంగలాడికి. జోళ్లు అనేవి ముఖ్యంగాని–అవి ఎవరివి అన్నది ప్రశ్నకాదు జిడ్డు మంగళానిది అనగా మన కాబ్లర్ పేరులే అది. అలాగ్గా ఈ కాకాసురులకీ అదే మార్గం. నీకేవన్నా అనుమానమా ఏమిటి? చూస్తూండు. ఈ చవట అందరూ ప్లేటు ఫిరాయించలేక పోతే! ఒకే–ఒక్కటి చెప్తాను విను. అందరికీ బ్రతుకు ముఖ్యం. యజమాని ఎవడైతే వాడి చుట్టూ భజనలు చేస్తూ, చిత్తం చిత్తం అంటూ తిరుగుతూ, వాడిని బరంపురం ఖారాకిళ్ళీ గారపళ్ళైనా 'అహా...ఏం పళ్లుసార్ టూత్ పేష్టు అడ్వర్టైజ్ మెంట్‌కి ఇవ్వదగ్గ అందం గలవి–' అని పొగుడుతూ, వెనక వెనకనే నడవక తప్పదు. మరి మన సుధాకరం ఇత్యాదులవంటి నీచులైతే ఇహ చెప్పేదేవుంది?–' అన్నాడు మాధవరావు.

♦ ♦ ♦

వారం రోజులు గడిచాయి. వున్నట్టుండి కేంటీన్‌లోకి పరిగెత్తుకొచ్చాడు రమణ ఓ పీపా దొర్లుకొచ్చినట్టు.

'విన్నారా విన్నారా–ఈ వింతను విన్నారా? మన పరంధామయ్యకి చెన్నపట్నాం దగ్గరున్న ఓ చిన్నపట్ట

ణంలోకి వుద్యోగం దొరికిందిట. ఇదిగో వుత్తరం.' అన్నాడు అందిస్తూ

అంతా అది చదివారు. అందులో వున్న వార్తావాహిని ఇది.

'సోదర మిత్రులారా! ఇన్నాళ్ళూ కాకాపట్టడం అంటే ఏమిటో ఎరగకుండా, చాలామంది చేత కాకా పట్టించుకున్నాను. గానీ, ఇప్పుడు నేనే కాకాపట్టే ఉద్యోగంలో చేరాను. నన్ను మించినవాడు వున్నచోట నాకు స్థానం లేదు, పూలమ్మిన చోట తోలమ్మలేను, దూరంగా కట్టెలు కొట్టుకున్నా బాధనిపించదు. ఇప్పుడు నా ఉద్యోగం మీ అందరి బతుకులకంటే చాలా తక్కువైనది. మీకు అప్పుడు, ఇప్పుడూ ఎప్పుడూ ఏ బాధా లేదు. మీ మట్టుకు మీరు చాలా గొప్పవాళ్ళమని ఏనాడూ అనుకోలేదు. నే నేనాడూ తక్కువ వాడినని భావించలేదు. ఇంతే తేడా, మీకూ నాకూ! మనిషి కష్టాలను ఆహ్వానించ గలిగిననాడు, సుఖాలు వాడి వెంట పడతాయ్. ఎప్పుడూ సుఖాలనే కోరుకునే వాడికి, ఏనాడూ కష్టాలు వదలవ్. ఇదే నాజీవిత అనుభవం, ఇంతకన్న ఏం రాయను? 'కాకా' అన్నవి రెండే అక్షరాలైనా 'బాకా' అంత గట్టిగా వినిపించే పెద్ద శబ్దం వస్తాయి. ఇది లేనిచోటు లేదు. దేవుడు ఇందుగల డందు లేదని-అంటారు. అదేమో నాకు తెలీదు. నాకు తెలిసింది మాత్రం 'కాకా' లేనిచోటు లేదు. జీవిత సత్యాన్నెరిగి మెరుగులు దిద్దిన మణిలా. నొసటన దిద్దిన తిలకంలా బ్రతకనున్నాను. ఇంతే సంగతులు-'

ఉత్తరం విన్న అందరూ సంతృప్తిగా నిట్టూర్చారు.


# ది వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

రిజిష్టర్డ్ కార్యాలయం : అవున్యూ రోడ్డు,

**బెంగళూరు-2.**

ఛేర్‌మెన్ :-ఎం. ఆర్. ఆర్యా. ఎఫ్. ఐ. ఇ.

''బీదలు'' ''ధనికులు'' అను తారతమ్యము లేకుండ, మీ పొదుపు మొత్తాలపై, ఆకర్షణీయమైన పథకాల క్రింద మా బ్యాంకు హెచ్చు వడ్డీలను యిచ్చును.

ఫిక్సెడ్ డెపాజిట్లపై .... 7.50%P.A. వరకు వడ్డి ఇవ్వబడును.

సేవింగ్సు బ్యాంక్ డిపాజిట్లపై.... నెలసరి కనిష్ట మొత్తం నిలువ మీద 4.00%P A. వడ్డి ఇవ్వబడును.

స్పెషల్ సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లపై .... దినసరి నిల్వ మొత్తము మీద 4.00%P.A. వడ్డి ఇవ్వబడును.

క్యుములేటివ్ డిపాజిట్లపై ... 6.25%నుండి 7.50%P.A. వరకు వడ్డి ఇవ్వబడును.

ప్రగతి డిపాజిట్టు :- ... మీ ఇంటివద్దకువచ్చి, వసూలు చేయబడును. మీ డబ్బు చాల త్వరగా అభివృద్ధి చెందే సులభమైన పథకం.

మద్రాసులో బ్రాంచీలు.

268-270 ఎన్.ఎస్.సి. బోస్ రోడ్డు, మద్రాసు-1, ఫోన్. 23595

30-84 సౌత్ మాడా వీధి, తిరువత్తియూరు, మద్రాసు-19. ఫోన్. 53390